# కోనేటి దినం

(ఈ కథ పూర్తిపేరు "మ-రా-రా-శ్రీ జటావల్లభుల కోనేటిరావుపంతులుగారి దినచర్య.")

హెడ్డు గుమాస్తా కోనేటిరావు పంతులు పదకొండు గంటలయింది గుమాస్తా కోనేటి హెడ్డు పదకొండు గంటలు కొడుతున్నారు. ఆఫీసువేళ కోనేటి గంటల గందరగోళం తొందర భోజనం ముగించుకొని చుట్ట బిగించుకొని బట్ట సవరించుకొని పాగా తగిలించుకొని ఒసే కుర్రాళ్ళు జాగ్రత్త మిలిటరీ కార్లు చిల్లరడబ్బు లేవేనా ఉంటే ఇలా జేబులో వెయ్యి ఆఫీసుకాగితాల అరుపులు వినబడుతున్నాయి కొనేటి కాగితాల దొర నిండా కోపం జోళ్ళలో కాళ్ళు జొరబడ్డాయి కాళ్ళు శరీరాన్ని మూటకట్టి మోస్తున్నాయి. శరీరం జీవితాన్ని పొట్లంకట్టి మేస్తున్నది కాళ్ళని నడిపించే రోడ్డు మధ్యాహ్నపు నల్లని మండుటెండ ధరించిన రోడ్డు తారురోడ్డు కోప్పడతారు కాబోలు దొరగారు కోనేటి చెమట మూడుపెట్టి గుణకారం పిల్లింగ్రలాంటి చుట్ట పీలిస్తే పలకదు బల్లమీద చుట్ట గాలికి కదులుతున్నాడు.

అసలే కూర్మావతారం. ఆఫీసు అరమైలు దూరం కోనేటి కాళ్ళ కొలుస్తున్నాయి దూరాన్ని కరుస్తున్నాయి గడ్డి. ఇంతేనా బరుకు పగలంతా బదుకును ఆఫీసులో పచ్చ కర్పూరంలా వెలిగించవలసిందే వెచ్చించవలిసిందే వెధవ బతుకు, వెధవ ఉద్యోగం, వెధవ సంసారం తస్మాత్ జాగ్రత్త! వెధవ జాగ్రత్త! వెధవ చుట్ట పొగరాదు. తస్మాత్ జాగ్రత్త! దొంగలున్నారు జాగ్రత్త! రయిలు బళ్ళలో ఉమ్మివేయరాదు. లోగళ బారదు గుడ్డుబళ్ళలో ఉమ్మివేయవచ్చు కాబోలు. గుడ్సబండిలాగ రొప్పుతూ రోజుతూ నడుస్తున్నాడు వెధవ నడక రోజురోజూ వెధవరొప్పు.

గోడల మీద తాజా వార్తలు:

.........గారి కూతురు—గాడితో......గా—గా—అలాగా దడిగాడువానపిరా జీడికి రాజు ఎవరు ఆచార్య రంగా అధ్యక్షత రయితు మహాసభ రాజుల హోటలు కాంభోజరాజు రోజుకి రెండాటలు వార్తా పత్రికలకు బదులు గోడల్ని చదువుకోవడం

మంచిది గోడల మీది నిజం కొంచెంసేపే నిలుచుంటుంది. తర్వాత యింకో నిజం ఆ స్థలాన్ని ఆక్రమిస్తుంది.

—పంతులుగారూ బాకీ చెల్లించారు కాదు

—వొచ్చేఫస్టుకి తప్పకుండా

ఎప్పటికీ రాదు ఫస్టు తారీఖు వొచ్చినా ఎంతోసేపు వుండదు ఎప్పుడూ ఉండేది ఆఫీసు మాత్రమే అదుగో ఆ కనబడుతున్నదే నిన్నటిలాగే ఉంది ఇవాళ కూడ. (ఎప్పుడూ తిరిగే యంత్రం దానితోపాటు తాను తిరగాలి ఎంత తెల్లగా ఉందో ప్రభుత్వంవారి అమాయకత్వంలాగ ఎప్పుడూ తెల్లగానే ఉంటుంది) ఈ గోడల్ని చదివితే ఏమీ బోధపడదు.

నిశ్శబ్దంగా పనిచేసుకొంటూన్న ప్రభుత్వయంత్రంలో నిర్ణీత స్థానానికి వెళ్ళిన కోనేటి కళేబరం కోటు విప్పి కుర్చీ వీపుకి తొడిగి పాగా తీసి బల్లమీద పెట్టి యెదురుగుండా గోడ గడియారం కుశలప్రశ్న వేస్తే కోనేటి కళ్లు కృతజ్ఞత తెలియజేశాయి కాబోలు పాగా పక్కనే తలకాయ కూడా తీసి పదిలంగా పెట్టి పనిలో మునిగిపోయింది యంత్రంలో యంత్రం.

కోనేటి యంత్రం స్క్రూళ్ళు మరలు మీటలు అలవాటు ప్రకారం వాటిపనిలో అవి తలకాయ మాత్రం బల్లమీద అలవాటు ప్రకారం కళ్ళు గడియారం ముళ్ళమీద కాఫీ వేళకోసం తపస్సు చేస్తూ అలవాటు ప్రకారం తలలేకుండా మరలు అలవాటు ప్రకారం చేతులు అలవాటు ప్రకారం ఎర్రఉేపు ప్రకారం పైల్సు డిస్పాచ్ క్లర్కుగారు తపాలాబిళ్ళలు తినేస్తాడా తిండి ఎంతసేపూ తిండి లంచాన్ని తినవొచ్చు నా మామూళ్ళు మామూలు బదుకు.

ఎవరు నడిపిస్తున్నారో ఈ యంత్రాన్ని చక్రాలు లేకుండానేకాదు గడియారానికున్నట్లు కడుపులో చక్రాలు పైనిమాత్రం ముళ్ళు నున్నని గాజు మొగం ఇందులో ఉద్రేకానికి చోటులేదు దయాదాక్షిణ్యం నైజాన్తా టైము ప్రకారం అన్నీ జరిగిపోవాలి. కోనేటి మొగం కునుకుపాట్లు పడుతోంది.

టంగ్ టంగ్ కాఫీ వేళ రెండుగంటలు అమ్మయ్య కొద్దిగా విశ్రాంతి.

కోనేటి చేతులు స్క్రూ తిప్పి మెడకి తలకాయ తగిలించుకొన్నాయి. కోటు తొడుక్కోబడింది. తలపాగా తన టేబిలుకు కాపలాదారు బైట దుకాణంలో వేడి వేడి పొంగరాలు పొంగరంగరంగరాలు చిల్లర డబ్బులు లోపలి జేబులోంచి వెలుపలి జేబులోకి బదిలీ దొరగారి కెప్పుడవుతుందో బదిలీ!

కోనేటి చేతులు కోటుబొత్తాయిలు తీస్తే లాల్చీ బొత్తాయిలు తీస్తే బనియన్ చిరిగిపోయినచోట సరిగ్గా కడుపు దగ్గర మీట తలుపు తెరిచినట్టుగా చర్మం తొలగించి కడుపు పైకి తీసిపట్టుకున్నాడు రెండు పొంగరాలు తినాలనుకొని డబ్బు ఖర్చవుతుందని ఒకటే అడగబోయి ఆజీర్ణంచేస్తుందని అదీ మానేసింది కోనేరు కడుపుకొక గల్లా తగిలించి కప్పున్నర కాఫీ మాత్రం అందులోపోసి, గల్లాపారేసి కడుపునుదాచేసి చర్మం తలుపు మామూలుగా మూసేసి లాల్చీ బొత్తాయిలు ఆఖరికి కోటు బొత్తాయిలూ కోనేరు వెళ్ళి మళ్ళీ కుర్చీలో కూలబడింది.

మళ్ళీ టేబిలుమీద తల మళ్ళీ గడియారంమీద కళ్ళు సాయంత్రంకోసం కుర్చీ వీపున కోటు మళ్ళీ ఆఫీసు పైల్సు. మళ్ళీ మామూలు ప్రకారం తిరిగే మర క్రమ క్రమంగా కరిగిపోయేకాలం క్రమంగా తనకు తెలియకుండానే అలసట ఎడం చెయ్యి ఊడిపోయి కిందపడిపోయింది. కుడిచెయ్యి మాత్రం రాజపుత్ర వీరుని కరం యుద్ధ రంగంలో కత్తిని వదలనట్లు కలాన్ని వదలకుండా గట్టిగా కాళ్ళస్క్రూళ్ళు సరిగ్గాలేవు కీళ్ళు పట్టుతప్పిపోతున్నాయి సంధ్యాదేవి సాక్షాత్కరిస్తే బాగుండును. నా ఎడంకాలు యెక్కడకో వెళ్ళిపోయింది. సాయంత్రం దాకా సెలవిచ్చేశాను ఈ మరలో భాగాలు ఎక్కడి వక్కడ ఊడిపోతున్నాయి. వీటికి నా సెలవుకూడానా వీటికి నా లక్ష్యంలేదు.

గడియారం మొగం మీద సాయంత్రం కనిపించినమీదట కోనేటిరావు పంతులు మళ్ళీ మనుష్యరూపం ధరించి గృహోన్ముఖు డయినప్పుడు ఎదురుగుండా పశ్చిమాకాశం మీద యింకోదినం దగ్ధమయిపోయిందనే సూచనగా ఎర్రని మంటలు కనబడ్డాయి.

ముద్రణ: ఢంకా 1946 జనవరి ('వారంవారం' లో చేరింది